## దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, డిసెంబర్ 19: ఐటీడీఏ పరిధిలోని ఎంపిక చేయబడిన 262 కళాశాలలో ఉన్నత విద్య చదువుతున్న గిరిజన అభ్యర్థులు నేషనల్ స్కాలర్‌షిప్ కోసం https://scholarships.gov.in/ వెబ్‌సైట్‌లో ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు దిలీప్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల వయస్సు 2023 జూలై 1 నాటికి 36 సంవత్సరాలు మించరాదని పేర్కొన్నారు. దీనికి ఎటువంటి ఆదాయ పరిమితి లేదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు hptt// tribal. nic. in/download/guidelines/top వెబ్‌సైట్‌ను సంప్రదించాలనికో రారు.

## యువకుడిపై కేసు

గుడిహత్నూర్, డిసెంబర్ 19 : మైనర్ బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన యువకుడిపై కేసు నమోదు చేశామని గుడిహత్నూర్ ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ నెల 12వ తేదీన నార్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన చవాన్ వినేశ్ (23) గుడిహత్నూర్ మండలం నేరడిగొండతండాకు చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడు. ఈ నెల 18వ తేదీన ఆ యువకుడితో సహా బాలికను పట్టుకొని వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. మంగళవారం ఆ యువకుడిని రిమాండ్‌కు పంపినట్లుతెలి పారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 19: షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగిన ఘటన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రామాయి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జట్టే కిశోర్ ఇంట్లో మంగళవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు దాదాపు గంట పాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఫ్రిడ్జితో పాటు ఇంట్లోని విలువైన సామగ్రి దగ్ధమైంది.

## పరామర్శ

భీంపూర్, డిసెంబర్ 19 : భీంపూర్ మండలం ధనోరా గ్రామానికి చెందిన మాజీ కారోబార్, ఆదర్శ రైతు గోప రాజన్నయాదవ్ మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న, మాజీ ఎంపీ నగేశ్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. రాజన్నకు నివాళిఅ ర్పించిఅ ంతిమయాత్రలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, డిసెంబర్ 19 : సీసీఐకి పత్తి అమ్మడానికి వచ్చే రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి మంగళవారం ఆదిలాబాద్‌లో మార్కెట్ ఏడీ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రైతులు ఇచ్చిన బ్యాంక్ ఖాతాలోనే పత్తి అమ్మిన డబ్బులు వేయాలన్నారు. మహిళ పట్టాదారునే కాకుండా కుటుంబ సభ్యులు ఎవరు వచ్చిన పత్తి అమ్ముకునే అవకాశం కల్పించాలని కోరారు. కలిసిన వారిలో సంతోష్, సుదర్శన్, స్వామి ఉన్నారు.

## దళిత యువకుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 19 : దళిత యువకుడిపై ప్రమాదానికి కారణమైన ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ ఉష్కెం రఘుపతిపై చర్యలు తీసుకోవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు మేకల మల్లన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావల మండలానికి చెందిన దళిత యువకుడు వంశీ బైక్‌పై వెళ్తుండగా పక్క ప్రణాళికతో జీపుతో ఆయన బైక్‌ను ఢీ కొట్టించడం జరిగిందని ఆరోపించారు. వంశీపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మాల సంక్షేమ సంఘం నాయకులు సింగరి అశోక్, మేకల మల్లన్న, జిల్లా నాయకులు శాంతి రవి, బొబ్బిలి స్వామి, రాములు, సురేశ్, నర్సింహులు, ఆనంద్ పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు సాగు చేస్తే కఠిన చర్యలు

జైనథ్(బేల), డిసెంబర్ 19 : రైతులు పంట పొలాల్లో గంజాయి మొక్కలు సాగుచేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ విస్తీరణాధికారి రాజు సూచించారు. మంగళవారం బేల మండలం అవల్‌పూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు యాసంగి పంటల సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ పంటలో ఎండు తెగులు నివారణలో భాగంగా బ్లూ కాపర్ 600 గ్రాములు ప్లాంటో మైసిన్ 20 గ్రాములు కలుపుకొని డ్రించింగ్ విధానంలో వేళ్లు తడిచే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, రైతులు సంతోష్, శివారెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

## 22న మండల సర్వసభ్య సమావేశం

ఉట్నూర్, డిసెంబర్ 19: ఉట్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి తిరుమల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తమ శాఖల వారీగా అభివృద్ధి పథకాల రికార్డులు, వివరాలు తీసుకొని రావాలని కోరారు. అలాగే మండల అభివృద్ధిపై చర్చించడం జరుగుతుందన్నారు.

## నేడు ముక్తాపూర్‌లో వైద్య శిబిరం

నార్నూర్, డిసెంబర్ 19 : మండలంలోని తాడిహత్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ముక్తాపూర్‌లో బుధవారం అదనపు డీఎంహెచ్‌వో కుమ్రం బాలు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నార్నూర్ వైద్యాధికారి రాంబాబు మంగళవారం ఒక ప్రటకనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు వైద్య నిపుణులచే చికిత్స చేయిస్తామని పేర్కొన్నారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# లక్ష్యం దిశగా ..

- తాంసి మండలంలో ముమ్మరంగా పంచాయతీ పన్నుల వసూళ్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం టార్గెట్ రూ.24 లక్షల 75 వేలు
- ఇప్పటి వరకు వసూలైంది రూ.17 లక్షల 92 వేలు
- రూ.6 లక్షల 83 వేలు పెండింగ్



పొన్నారిలో ఇంటి పన్ను వసూలు చేస్తున్న పంచాయతీకా ర్యదర్శివిజ య్‌కుమార్

తాంసి, డిసెంబర్ 19 : తాంసి మండలంలో పంచాయతీ పన్ను వసూళ్లు లక్ష్యం దిశగా సాగుతున్నది. మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఇంటింటికీ వెళ్లి పన్ను వసూళ్లు చేపడుతున్నారు. మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.24,75,744 టార్గెట్‌గా నిర్ణయించగా, ఇప్పటి వరకు రూ.17,92,363 వసూలయ్యాయి. ఇంకా రూ.6,83,381 వసూలు కావాల్సి ఉంది. మార్చి నెలాఖరు వరకు వందశాతం టార్గెట్ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

**ఎనిమిది గ్రామ పంచాయతీల్లో వంద శాతం వసూలు**

తాంసి మండలంలోని వడ్డాడి, సవర్గాం, లీంగూడ, పాలోడి, జామిడి, గిరిగాం, గోట్కూరి, అంబుగాం గ్రామాల్లో వందశాతం ఇంటి పన్ను వసూలు అయింది. మరో ఐదు గ్రామ పంచాయతీల్లో ఇంకా రూ.6 లక్షల 83 వేలు వసూలు కావాల్సి ఉన్నది.

**గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించనున్న ఇంటి పన్ను**

పల్లెల్లో ఇంటి పన్నుల చెల్లింపులో ప్రజలు ముందుంటారు. పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్నారు. పదేండ్లలో గ్రామాల్లో వచ్చిన ఊహించని మార్పులతో ఇంటి పన్ను కట్టేందుకు ప్రజలు చొరవ చూపిస్తున్నారు. అంతేకాకుండా అధికారులు సైతం గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**వంద శాతం లక్ష్యాన్ని చేరుకుంటాం..**



మార్చి నెలాఖరులోగా మండలంలో ఇంటి పన్ను వసూళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకుంటాం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.24 లక్షల 75 వేలు టార్గెట్ నిర్దేశించగా, ఇప్పటి వరకు రూ.17 లక్షల 92 వేలు వసూలయ్యాయి. ఇంకా రూ.6 లక్షల 83 వేలు పైచిలుకు రావాల్సి ఉంది. ఇప్పటి వరకు 72 శాతం పన్ను వసూళ్లు అయ్యాయి. గ్రామ పంచాయతీ సిబ్బందికి టార్గెట్లు విధించి పన్నులు వసూళ్లు చేస్తున్నాం. గ్రామాల్లో ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలి. పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలి.

\- ఆకుల భూమయ్య, ఎంపీడీవో, తాంసి

## జాదవ్ అనిల్ ను కలిసిన నాయకులు



బోథ్ ఎమ్మెల్యే జాదవ్‌అని ల్‌కుపుష్పగుచ్ఛంఅం దజేస్తున్నబీఆ ర్‌ఎస్‌నా యకులు

భీంపూర్, డిసెంబర్ 19 : భీంపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. గ్రామాల ప్రగతి విషయం, సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మవిశ్వాసంతో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ రాహూఫ్, నాయకులు లస్మన్న, ఉల్లాస్ దేశ్‌ముఖ్ ,బొంత నితిన్ ఉన్నారు.

## మాతా శిశు మరణాలు తగ్గించాలి

ఎదులాపురం, డిసెంబర్ 19 : జిల్లాలో మాతా శిశు మరణాలు తగ్గించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. దక్షాత కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మంగళవారం స్టాఫ్ నర్సులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రసవంలో వచ్చే సమస్యలు, వాటిని ఏ విధంగా అదిగమించడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. హైరిస్క్ కేసులను ఎలా గుర్తించాలి, వారిని ప్రసవానికి వారం రోజుల ముందు దవాఖానకు తరలించాలన్నారు. ప్రభుత్వం దవాఖానల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని గర్భిణులకు తెలియజేశారు.

## 72 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్, డిసెంబర్ 19 : బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో మంగళవారం వరకు 72,363.64 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శి దేవన్న తెలిపారు. సీసీఐ వారు 2,402 మంది రైతులకు చెందిన 40,364.18 క్వింటాళ్లు, ప్రైవేట్ వ్యాపారులు 2,463 మంది రైతులకు చెందిన 31,999.46 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. స్వప్న జిన్నింగ్ మిల్లులో 861.75 క్వింటాళ్లు ప్రైవేట్‌లో, 6440.75 సీసీఐ, రాఘవేంద్రలో 11,700.76 ప్రైవేట్‌లో, 6692.55 సీసీఐ, సాయిదత్తాలో 9770.74 ప్రైవేట్‌లో, 5741.89 సీసీఐ, పొచ్చెరలోని సాయిబాబాలో 8514.57 ప్రైవేట్‌లో, 6087.17 సీసీఐ, సొనాలలోని గురుసాహెబ్‌చందాలో 1126.33 ప్రైవేట్‌లో, 7712.31 సీసీఐ, నేరడిగొండలో దర్శన్ మిల్లులో 25.31 ప్రైవేట్‌లో, 7712.31 క్వింటాళ్లు సీసీఐ వారు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.



బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ మిల్లుకు రైతులు అమ్మకానికి తీసుకువచ్చినప త్తి

## జోరుగా ధాన్యం కొనుగోళ్లు

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 19 : మండలంలో ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఉట్నూర్ మండలంలోని గంగన్నపేట్, దంతన్‌పల్లి, బిర్సాయిపేట్ గ్రామాల్లో వరి అధికంగా పండిస్తున్నారు. కొద్ది రోజుల నుంచి వరి కోతలు ప్రారంభం కాగా కోత కోసిన ధాన్యాన్ని రైతులు కొనుగోళ్ల కేంద్రానికి తరలిస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ఐకేపీ మహిళా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేస్తున్నారు. తేమ శాతం చూసి తూకం వేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. తూకం వేసిన ధాన్యాన్ని లోడింగ్ చేస్తూ వెనువెంటనే రైస్‌మిల్లుకు తరలిస్తున్నారు. ధాన్యానికి ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి రూ.2203, బీ గ్రేడ్ రకానికి రూ.2183 చెల్లిస్తుంది.ఐకేపీ అధికారులు, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోళ్ల కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు.



కొనుగోలు కేంద్రంలో లారీలో సంచులు లోడింగ్ చేస్తున్న హమాలీలు

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్
- ఆశ్రమోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం

ఉట్నూర్, డిసెంబర్ 19 : రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం ప్రాంగణంలోని ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి చివరి పరీక్షలకు మూడు నెలల ముందు నుంచే ప్రత్యేక ప్రణాళికలు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తూ ఫలితాల ఆధారంగా విద్యార్థులకు బోధన చేపట్టాలన్నారు. వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు దిలీప్ కుమార్, ఏసీఎంవో జగన్, ఉద్దవ్, రాజమౌళి, శివాజీ, సంబంధిత ఏటీడీవోలు క్రాంతి, అమిత్, పురుషోత్తం, చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఐఎస్ఎల్ పోటీల ఏర్పాట్ల పరిశీలన**

ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో జనవరి 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే గురుకులాల్లో ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) పోటీల ఏర్పాట్లను మంగళవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుమ్రం భీం ప్రాంగణంలో అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, ఆర్చరీ పోటీలు, క్రీడా పాఠశాలలో టెన్నికాయిట్, ఉద్యోగుల నివాస సముదాయం ముందు గల మైదానంలో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, పీఎంఆర్‌సీలో చెస్, దాని వెనుకల గల మైదానంలో హాకీ పోటీలు, ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల మైదానంలో హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, బాక్సింగ్, రెజ్లింగ్, క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రీడలకు 5వేల మంది రానుండడంతో సదుపాయాలు, రాత్రులు విద్యుత్ సౌకర్యం ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీడీ దిలీప్ కుమార్, ఏపీవో భాస్కర్, జిల్లా క్రీడల అధికారి పార్థసారథి, గురుకులం క్రీడల సమన్వయకర్త శ్రీనివాస్, డీఈ శివప్రసాద్, ఏటీడీవో క్రాంతి, పీడీలు హేమంత్, శ్రీనివాస్, అతుల్, శేఖర్, శివకృష్ణ ఉన్నారు.



మాట్లాడుతున్నఐ టీడీఏపీ వో చాహత్ బాజ్‌పాయ్

**హాకీ మైదానాన్ని అందుబాటులోకి తెస్తాం**

క్రీడాపాఠశాల విద్యార్థులకు త్వరలోనే హాకీ మైదానాన్ని అన్ని రకాల సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువస్తామని ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. కుమ్రం భీం ప్రాంగణంలో ఇటీవల కామారెడ్డిలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన మోతీరాం, చరణ్, ప్రమోద్, శంభు క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 26 నుంచి జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో సత్తాచాటాలని కోరారు. అందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని, కోచింగ్‌ను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గురుకులం అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో సమావేశం



మాట్లాడుతున్నఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలో పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఆర్‌కేకాలనీలో మంజూరైన రోడ్లు, మురుగు కాలువల పనులు ఇంతవరకు ఎందుకు పూర్తి కాలేదన్నారు. మిషన్ భగీరథ నల్లాలు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నించారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా చూడాలన్నారు. అలాగే అనధికారికంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలన్నారు. అక్రమ గోవధ స్థావరాలను తొలగించాలని అధికారులను అదేశించారు. మున్సిపల్ కార్మికులకు ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, డీఈ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**గందరగోళ పరిస్థితిలో ఎమ్మెల్యే సమావేశం**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మున్సిపల్ అధికారుల సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అధికారులు, కౌన్సిలర్ల స్థానంలో బీజేపీ నేతలు కూర్చొని సమావేశంలో పాల్గొనడం చర్చనీయాంశమైంది. మహిళా కౌన్సిలర్ల స్థానంలో వారి భర్తలు పాల్గొనగా మరికొందరు గ్రామాలకు చెందిన నాయకులు హాజరుకావడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది.

## పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



పెండల్‌వాడలో శనగ పంటను పరిశీలిస్తున్న ఏఈవో తౌసిఫ్

జైనథ్, డిసెంబర్ 19 : శనగ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి తౌసిఫ్ సూచించారు. మంగళవారం మండలంలోని పెండల్‌వాడ గ్రామానికి చెందిన కుంట పోతారెడ్డి సాగు చేస్తున్న శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ పంటలో పచ్చ పురుగు నివారణకు క్లోరిఫైరిపాస్ 2.5 ఎంఎల్ లేదా క్వినాల్‌ఫాస్ 2 ఎంఎల్ లేదా థయోడికార్డ్ 2 గ్రాములు 1 లీటరు నీటిలో కలిని పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లని రసన

ఇచ్చోడ, డిసెంబర్ 19 : ఆటో కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. ఇచ్చోడలోని సిరికొండ ఆటో అడ్డా వద్ద ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు అజీమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆటో కార్మికులను వెంటనే ఆదుకోవాలని మంగళవారం ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్క దేవీదాస్, ఏఐటీయూసీ ఇచ్చోడ మండల కార్యదర్శి గంగయ్య, ఆటో కార్మికులు కోట్నక్ జంగు, రవి, అరుణ్, సలీం, సంబాజీ, భూమయ్య, అశోక్, రంజిత్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 19 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని శ్రీరాంపూర్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో కాలనీవాసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్లు, సుకన్య సమృద్ధి యోజన, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ గురించి కోటేశ్వర్ వివరించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమతో ప్రజలకు ముప్పే

దిలావర్‌పూర్ డిసెంబర్ 19 : ఇథనాల్ పరిశ్రమ చేయడం వల్ల ప్రజలకు ముప్పు ఏర్పడుతుందని యువకులు పేర్కొన్నారు. మంగళవారం దిలావర్ పూర్ గ్రామానికి చెందిన యువకులు, రైతులు, నాయ కులు కలిసి నారాయణపేట జిల్లా చిత్తనూర్ గ్రామ పరిసర ప్రాం తంలో ఏర్పాటు చేసిన ఇథనాల్ పరిశ్ర మను వారు పరిశీలించారు. అనంతరం అక్కడి గ్రామ స్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ పరిశ్రమ వల్ల తాము తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని వారు సూచించారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న దిలావర్‌పూర్ యువకులు

## గణిత ప్రతిభ పరీక్ష నిర్వహణ



బజార్‌హత్నూర్ : మాట్లాడుతున్న నోడల్‌అధి కారి కిషన్ గుప్తా

బజార్‌హత్నూర్, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి కిషన్ గుప్తా విద్యార్థులకు గణిత శాస్త్రంలోని మెలకువలను సులువుగా నేర్చే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేశ్, రాజేశ్వర్, ఆర్‌టీవి ప్రసాద్ పాల్గొన్నారు.

**మండల స్థాయి ప్రతిభ పరీక్ష**

ఇచ్చోడ, డిసెంబర్ 19 : శ్రీనివాస రామానుజన్ జయంత్యుత్సవాల్లో భాగంగా ఇచ్చోడలోని జడ్పీఎస్ఎస్‌లో జిల్లా విద్యాశాఖ, తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఇందులో మండలానికి చెందిన ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయ్‌రావ్, పాఠశాల చైర్మన్ సురేశ్, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్, మండలానికి చెందిన ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇచ్చోడ : మాట్లాడుతున్నమ ండలవిద్యాధికారిఉ దయ్‌రావ్

## 'రాయల్ ఇచ్చోడ' పేజీకి అవార్డు

ఇచ్చోడ, డిసెంబర్ 19 : ఇన్‌స్టా వేదికగా ఇచ్చోడ వాసులను ఆకట్టుకుంటున్నా రాయల్ ఇచ్చోడ పేజీకి సోషల్ మీడియా వారియర్స్ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని టీ హబ్‌లో ఎండ్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో పేజీ అడ్మిన్ శశికుమార్ ఈ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న శశికుమార్